ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను
* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సీ, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు
ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.
96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం, జనవరి 20, 2026 పేజీలు: 7

## వడ్డీ లేని రుణాల పంపిణీ ప్రక్రియని
# వేగవంతంగా పూర్తి చేయాలి

**– రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)

మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక పథకాల ద్వారా చేయూత అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో వడ్డీ లేని రుణాల పథకంలో భాగంగా పట్టణ మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల

-మిగతా 2లో..




# చలికి బేజారు

**-ఎదగని వరి నారు**
**-యాసంగి రైతులకు అగ్నిపరీక్షగా మారిన వాతావరణం**



## ఖానాపూర్--కాలూర్--సారంగాపూర్ అభివృద్ధే
# కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**రూ.5.69 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ రూరల్: జనవరి, 19 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఖానాపూర్, కాలూర్, సారంగాపూర్ డివిజన్లలో మొత్తం రూ.5.69 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతి రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఖానాపూర్ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ

-మిగతా 2లో..



## స్వచ్ఛ భారత్ యాత్ర వాహనాన్ని పరిశీలించిన జిల్లా
# కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)**
జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా కొనసాగుతున్న స్వచ్ఛ భారత్ యాత్రలో భాగంగా యాత్ర వాహనం 9వ రోజున కామారెడ్డి జిల్లా కలెక్టరేట్?కు సోమవారం చేరుకుంది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వాటిని యంత్రాలలో

-మిగతా 2లో..



# జువ్వడిలో సోలార్ నిర్మాణానికి భూమి పూజ

**గాంధారి జనవరి 19 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో సోమవారం సోలార్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్?డీఓ సురేందర్, డీపీఎం సాయిలు, సోలార్ సంస్థ ప్రతినిధి వెంకటేశం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే స్థానిక సర్పంచ్ గొల్ల శాంత, ఉపసర్పంచ్ గుర్రం సంతోష్, ఏపీఎంలు ప్రసన్నకుమార్, రాజేందర్, ప్రసాద్ (సదాశివనగర్), సదాశివనగర్ మండల సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు. డీఆర్?డీఓ సురేందర్ మరియు సోలార్ సంస్థ ప్రతినిధి వెంకటేశం చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి సోలార్ నిర్మాణ పనులకు అధికారికంగా భూమి పూజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సోలార్ ప్రాజెక్టు ద్వారా గ్రామానికి అభివృద్ధి కలుగుతుందని, మహిళా సంఘాలకు ఆదాయ అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో ఇలాంటి ప్రాజెక్టులు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల సమాఖ్య అధ్యక్షురాలు పుష్పరాణి, డిప్యూటీ తహసీల్దార్



లక్ష్మణ్, కార్యదర్శి అంబాలక్ష్మి, కోశాధికారి కవిత, సీసీలు గౌర్రె రాములు, పెద్దబూరి శేఖర్, కాంత్ రెడ్డి, రాజయ్య, రాజేశ్వర్, భూమయ్య, జువ్వడి వివోఏ గ్రామ సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో జై గౌడ ఉద్యమ క్యాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డిలోని ఎక్సైజ్ సూపర్డెంట్ కార్యాలయంలో శుక్రవారం జై గౌడ ఉద్యమ క్యాలెండర్?ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్డెంట్ బి. హనుమంతరావు చేతుల మీదుగా క్యాలెండర్?ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యమ జిల్లా అధ్యక్షులు శ్రీ రంగోల మురళి గౌడ్ మాట్లాడుతూ, గౌడ సమాజ ఐక్యత, హక్కుల సాధన, సామాజిక చైతన్యంపై ఉద్యమం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజ అభ్యున్నతికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉద్యమ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్ పాల్గొనగా, ఉపాధ్యక్షులు రామా గౌడ్, శేఖర్ గౌడ్, గంగాధర్ గౌడ్, సురేష్ గౌడ్, దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు







**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జనవరి 19**

మద్నూర్ మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ ఎత్తున చేరికలు జరిగాయి. బీజేపీ జిల్లా యువ నాయకులు రౌత్?వార్ కృష్ణ పటేల్, బీజేపీ నాయకుడు బొమ్మ శ్రీరామ్, బిచ్కుంద బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గణేష్ గొండతో పాటు బీఆర్ఎస్ బీజేపీ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, భావజాలం ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందించి సమాజంలో ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్?లోకి చేరికలు పెరుగుతున్నాయని చెప్పారు.

ప్రత్యేకంగా యువత కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపడం శుభపరిణామమని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ వారి సేవలను పార్టీ బలోపేతానికి వినియోగించుకుంటామని, సమర్థులైన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం నిస్వార్థంగా, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తే తన రాజకీయ వారసుడని మరోసారి స్పష్టం చేశారు. అదే సమయంలో పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా అందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో చూపిన సత్తాను మున్సిపల్ ఎన్నికల్లోనూ చాటాలని, బిచ్కుంద మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేపై ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తీవ్ర విమర్శలు చేశారు. గత పదిహేనేళ్లలో జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమై, బిచ్కుందను మున్సిపాలిటీగా తీర్చిదిద్దలేని అసమర్థుడని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను చిత్తశుద్ధితో అహర్నిశలు పనిచేస్తున్నానని, బిచ్కుందను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. మద్నూర్ మండల పరిధిలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్?లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో గాంధారి క్రీడాకారిణి ప్రతిభ

**గాంధారి, జనవరి 19 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ పోటీల్లో గాంధారి మండలం కేంద్రానికి చెందిన సాయి చెల్సియా రాథోడ్ ప్రతిభను చాటింది. అండర్--8 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్?ను కైవసం చేసుకుంది. జనవరి 18న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ పోటీల్లో మొదటి నుంచీ ఉత్సాహంగా పోటీపడిన చెల్సియా విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. గత ఏడాది తృటిలో స్థానం కోల్పోయిన ఆమె ఈసారి కసి, పట్టుదలతో నిరంతర సాధన చేయడంతో రాష్ట్ర స్థాయిలో నిలవగలిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చీఫ్ ప్యాట్రాన్ గుగ్లోత్ సురేందర్, అధ్యక్షురాలు సేవంతలు మాట్లాడుతూ.. చిన్న వయసులోనే చెల్సియా సాధించిన విజయాలు భవిష్యత్తుకు మంచి సంకేతమన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటిన చెల్సియా రాథోడ్?కు పలువురు క్రీడాభిమానులు, స్థానిక ప్రముఖులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**నిజాంసాగర్ ప్రజా జ్యోతి జనవరి 19**

ఎల్లారెడ్డి నుంచి పిట్లం వైపు వెళ్లే ప్రధాన రహదారిలో వడ్డేపల్లి గ్రామ శివారులోని సైలాని బాబా దర్గా సమీపంలోని మూల మలుపుల వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ శివకుమార్ మాట్లాడుతూ, రహదారికి అడ్డుగా ఉన్న చెట్లు, పొదలను జెసిబి సహాయంతో తొలగించినట్లు తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న అడ్డంకులను తొలగించడం ద్వారా ప్రయాణికుల భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని రహదారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపారు.



## నూతన పాలకవర్గానికి మహిళా సంఘం సన్మానం

**రాజంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామంలో సోమవారం నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గ సభ్యులను మహిళా సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని పాలకవర్గం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కమిషెట్టి నరేష్, ఉపసర్పంచ్ సౌందర్యతో పాటు ప్రభు, నాగేశ్, అనిల్, శ్యామల, స్వప్న, సాయిలు, సీఏ లక్ష్మి పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సోనీ, గ్రామ మహిళలు సాయవ్వ, గంగవ్వ, శివవ్వ తదితరులు హాజరయ్యారు. గ్రామాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళా సంఘాల సహకారంతో సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు.



# డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు

## వ్యవసాయ సలహాదారులు పోచారం







**బాన్సువాడ ఆర్ సి జనవరి 19 (ప్రజా జ్యోతి)**
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో బాన్సువాడ పట్టణ డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాల రాయితీ పంపిణీ చేశారు
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు , బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి హాజరయ్యారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని 302 మహిళా సంఘాలకు 86 లక్షల 93 వేల రూపాయల వడ్డీలేని రుణ రాయితీ చెక్కును మహిళా సంఘాలకు అందించిన పోచారం మహిళా సంఘాలు మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంకొరకు హైదరాబాద్ నుండి కొన్ని ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలను తన సొంత నిధులతో కొనుగోలు చేసి బాన్సువాడ పట్టణ డ్వాక్రా మహిళా సంఘాలకు అప్పగించిన పోచారం . పట్టణంలోని 4వ వార్డులో పర్యటించి సమస్యలను ప్రజలను అడిగి వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకొని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు.
ఉదయం బీర్కూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకొని దేవస్థానానికి సంబంధించిన రెండు ఎకరాల భూమిలో యువకులు క్రీడలు ఆడుకునేందుకు కేంటాయించిన మైదానానికి భూమి పూజ చేసిన పోచారం చేశారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ, రాష్ట్ర స్థాయి విజేతలకు జిల్లా ఎస్పీ అభినందనలు

## - ఒలింపిక్ స్థాయికి ఎదగాలి: జిల్లా ఎస్పీ ఆకాంక్ష

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)**
జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, కామారెడ్డి జిల్లా పేరును సువర్ణాక్షరాలతో లిఖించిన క్రీడాకారిణులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఘనంగా అభినందించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో క్రీడాకారిణులను,వారి తల్లిదండ్రులను మరియు కోచ్?లను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.
విజేతల వివరాలు:
ఆర్. విద్యాసాయి: జిల్లాకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఆర్. శ్రీనివాస్ – రూపారాణి దంపతుల కుమార్తె. జాతీయ స్థాయి రోయింగ్ ఛాంపియన్?షిప్?లో ఒక బంగారు పతకం (గోల్డ్), రెండు కాంస్య పతకాలు (బ్రాంజ్) సాధించి జిల్లా గర్వపడేలా చేశారు.
ఏ. సాయి శ్రేష్ఠ: ఏ. రమ్య – సాయి కృష్ణ దంపతుల కుమార్తె. తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ సబ్ జూనియర్ ఛాంపియన్?షిప్? (8 సంవత్సరాల విభాగం)లో స్టాండింగ్ బ్రాడ్ జంప్?లో గోల్డ్ మెడల్ సాధించి రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మన జిల్లా క్రీడాకారులు కేవలం జాతీయ స్థాయికే పరిమితం కాకుండా అంతర్జాతీయ మరియు ఒలింపిక్ స్థాయి క్రీడల్లో పాల్గొని దేశానికి కీర్తి ప్రతిష్టలు



తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడాకారిణులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను ఆయన అభినందించారు.
అలాగే, ఆర్. విద్యాసాయిని తీర్చిదిద్దిన అకింపేట్ స్పోర్ట్స్ స్కూల్ కోచ్?లను మరియు ఏ. సాయి శ్రేష్ఠను మేటి అథ్లెట్?గా తీర్చిదిద్దిన కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ కోచ్ టి.శివ గౌడ్?ను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పి బి. చైతన్య రెడ్డి, కామారెడ్డి జిల్లా ఎస్జీఎఫ్ (ఎస్ జి ఎఫ్) సెక్రటరీ హీరలాల్ పాల్గొని క్రీడాకారిణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి: కే. జానకి

**రాజంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి)**
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని రాజంపేట తహశిల్దార్ కే. జానకి సూచించారు. సోమవారం రాజంపేట తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశిల్దార్ మాట్లాడుతూ.. శాఖల వారీగా అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించడం జరుగుతుందని, వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల సమస్యలు నిర్లక్ష్యం కాకుండా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలకృష్ణ, ఎంపీఓ అబర్ ఇమాముద్దీన్, ఏపిఎం బి. రాజారెడ్డి, నయబ్ తహసిల్దార్ శృతి, ఆరచవతీతీచ లక్ష్మణ్, వైద్య, విద్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పారిశుధ్యంతోనే ప్రజారోగ్యం మెరుగుపడుతుంది: సర్పంచ్ చందర్



**రాజంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి)**
గ్రామంలో పారిశుధ్యం బాగుంటేనే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని సిద్దాపూర్ గ్రామ సర్పంచ్ చందర్ అన్నారు. సోమవారం రాజంపేట మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో వివిధ వార్డులను సందర్శించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానంగా డ్రైనేజీల పక్కన పేరుకుపోయిన చెత్త చెదారం, పిచ్చి మొక్కలను గమనించిన సర్పంచ్ చందర్ వెంటనే పంచాయతీ కార్మికులను పిలిపించి శుభ్రత పనులు చేపట్టించారు. డ్రైనేజీలు సక్రమంగా ఉండాలని, మురికి నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి వార్డులో పారిశుధ్య కార్మికులు ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం పరిశుభ్రతను కొనసాగించాలని ఆదేశించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, వివిధ వార్డుల సభ్యులు, గ్రామ కార్యదర్శి వసంత పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా: ఎమ్మెల్యే

**రాజంపేట, జనవరి 19 (ప్రజా జ్యోతి)**
యువత క్రీడలలో రాణించేలా అవసరమైన సహాయ సహకారాలు తన వంతుగా అందిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్?మోహన్? అన్నారు. రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ టు ఫైనల్ కప్ క్రీడా కార్యక్రమంలో ఆయన పాల్గొని, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల ద్వారా తమ ప్రతిభను వెలికితీయాలని, యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. గెలుపు--ఓటములను సహజంగా తీసుకొని ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. సీఎం కప్?కు ఎంపికయ్యేలా యువకులు ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం కొండాపూర్--ఎల్లారెడ్డిపల్లి గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించిన ఆయన, పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. అలాగే రాజంపేట మండలానికి మినీ స్టేడియం తీసుకువచ్చేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నూతనంగా ఎన్నికైన యువ సర్పంచులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏనుగుల సాయిలు, మండల కార్యదర్శి బాలరాజు, శ్రీధర్, శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# పెట్రోల్ బంకు నిర్లక్ష్యం

## పనిచేయని గాలిపంపులతో వాహనదారుల అవస్థలు



**రాజంపేట జనవరి 19 (ప్రజా జ్యోతి)**
రాజంపేట మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు యాజమాన్యాల నిర్లక్ష్యం వాహనదారులకు తలనొప్పిగా మారింది. ప్రతి పెట్రోల్ బంకులో తప్పనిసరిగా అందించాల్సిన ఉచిత టైర్ గాలిపంపులు పనిచేయకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నిబంధనలను పూర్తిగా విస్మరించిన బంక్ యాజమాన్యాల వైఖరిపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు ఈ సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టైర్లలో గాలి తగ్గిన ప్రతిసారి పెట్రోల్ బంకు వెళ్తే,



'గాలిపంపు పనిచేయడం లేదు' అంటూ సిబ్బంది చేతులెత్తేస్తూ బాధ్యత నుంచి తప్పించుకుంటున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. నియమాల ప్రకారం ప్రతి పెట్రోల్ బంకులో వాహనదారులకు ఉచిత గాలిపంపు సౌకర్యం కల్పించాల్సి ఉన్నప్పటికీ, ఆ నిబంధనలను బంక్ యాజమాన్యాలు లెక్కచేయకపోవడం ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. దీంతో గాలి కోసం బయట ప్రైవేట్ పంక్చర్ షాపులకు వెళ్లాల్సి వచ్చి, వాహనదారులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పెట్రోల్ బంకు పై కఠిన తనిఖీలు నిర్వహించి, పనిచేయని గాలిపంపులను నిర్లక్ష్యం చేసిన యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేసి, ఉచిత గాలిపంపుల సౌకర్యాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

# నిషేధిత అక్రమ పేలుడు పదార్థాలు పట్టివేత

## - ముగ్గురు నిందితుల అరెస్ట్
## - భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం



**రామారెడ్డి జనవరి 19 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా పేలుడు పదార్థాల కొనుగోలు,నిల్వ, రవాణా మరియు అమ్మకం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. కేసు వివరాలు ఈనెల శుక్రవారం 18న సుమారు 10.30 గంటల సమయంలో రామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్?ఐ పి. రాజశేఖర్ రామారెడ్డి రథాల గైన్ ప్రాంతంలో తమ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, గర్గుల్ గ్రామం వైపు నుంచి అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనాన్ని గమనించారు. పోలీసులను చూసి వాహనంపై ఉన్న ఇద్దరు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని వెంబడించి పట్టుకొని విచారించగా వారు ఎటువంటి అనుమతులు లేకుండా జెలటిన్ స్టిక్స్, డిటోనేటర్లు మరియు వైరులను నిజామాబాద్ జిల్లా నందిపేట్ గ్రామానికి చెందిన వరికుప్పల నర్సింలు నుండి కొనుగోలు చేయడం జరిగిందని, గాంధారి మండలంలో నివాస ప్రాంతాల మధ్య ఉన్న బండ రాళ్లను పేల్చేందుకు తరలిస్తున్నట్టు విచారణలో తెలిపారు. తదుపరి వీరు గతములో కామారెడ్డి మరియు పరిసర ప్రాంతాలలో కూడా ఇలా పేలుడు పదార్థాలు ఉపయోగించి బండరాళ్లను పగలగొట్టడం జరిగింది. ఈ విషయంలో పలు రకాల కేసులు నమోదయ్యాయి.ఇట్టి విషయములో రామారెడ్డి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయబడినది.
నేరస్తుల వివరములు..!
ఏ1) నిందితుడు రాజు (42) కులము ఒడ్డెర,వృత్తి రాయి కొట్టే కూలీ నివాసం గర్గుల్ గ్రామం,కామారెడ్డి మండలం, ఏ2) శేషు లాల్



(55) కులము ఆదివాసి, వృత్తి కూలీ, నివాసం పనర్వాణి గ్రామం, మౌలమవ్?పూర్ చౌకి, ఛత్తీస్?గఢ్ రాష్ట్రం,
స్వాధీనపు వివరములు ఏ1,వద్ద నుండి 50 జెలటిన్ స్టిక్స్,హోండా షైన్ ద్విచక్ర వాహనం 1 ఐఫోన్ మొబైల్ ఫోన్, ఎ2, వద్ద నుంచి 6 డిటోనేటర్లు సుమారు 52 మీటర్ల వైరు
ఒక జియోభారత్ కీప్యాడ్ మొబైల్ ఫోన్
స్వాధీనం చేసుకున్నారు.
పై ఇద్దరు నేరస్తుల సమాచారముతో పోలీసులు నందిపేట్ గ్రామానికి వెళ్లి ఎ3 వరికుప్పల(29)కులం ఒడ్డెర,కుల వృత్తి స్టోన్ కట్టర్, కొండగడప గ్రామం మోత్కూరు మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా ఇప్పుడు నందిపేట్ గ్రామం మరియు మండలం, నిజామాబాద్ జిల్లా వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఇతను అక్రమంగా పేలుడు పదార్థాలను ఎలాంటి లైసెన్సులు లేని వ్యక్తులకు అధిక ధరలకు అమ్ముతున్నాడు
ఎ3) వద్ద నుంచి 20 జెలటిన్ స్టిక్స్,4 డిటోనేటర్లు,సుమారు 5 మీటర్ల వైరు,1ఒప్పో మొబైల్ ఫోన్,రెండు రిజిస్టర్స్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ విచారణలో పేలుడు పదార్థాల లైసెన్స్ ఉన్న
ఎ4) ఓరుసు సాయి మల్లు/ మల్లేష్, మాచర్ల గ్రామం, ఆర్మూర్ మండలం, నిజామాబాద్ జిల్లా ఇతను ఈ పూర్తి అక్రమ వ్యవహారములో ప్రమేయం ఉన్నట్లు వెల్లడైంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు.అక్రమంగా పేలుడు పదార్థాల వినియోగం వలన ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం కలిగుతుందని తెలిసి కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా యస్ పి. హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఇట్టి కేసులో చాకచక్యముగా వ్యవహరించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ.రామన్, రామారెడ్డి ఎస్సై పి. రాజశేకర్,మాచారెడ్డి ఎస్సై అనిల్, పోలీస్ సిబ్బంది మహేందర్, సిద్దారాములు మరియు కైలాష్ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# గాంధారి లో పేకాటపై పోలీసుల దాడి

## 11 మందిపై కేసు నమోదు



**గాంధారి జనవరి 19 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని తిమ్మాపూర్ అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు గాంధారి పోలీసులు సోమవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాంధారి మండల కేంద్రం మరియు బీర్మల్ తండ గ్రామాలకు చెందిన మొత్తం 11 మందిని పట్టుకుని, వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్?.ఐ. ఆంజనేయులు తెలిపారు. పేకాట ఆడుతున్న వారిని పట్టుకునే క్రమంలో వారి వద్ద నుండి రూ.5,880 నగదు, 8 ద్విచక్ర వాహనాలు, 4 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్?.ఐ. పేర్కొన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యకలాపాలను సహించేది లేదని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# పెద్ద చెరువు కాలువ పనులు త్వరగా పూర్తి చేయండి





**రామారెడ్డి జనవరి 19 (ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి నియోజక వర్గం వడ్లూరు ఎల్లారెడ్డి పెద్ద చెరువు కాలువ గురించి, సాగు బడికి రబి పంటలకు నీటిని వదులుటకు నీటి కాలువకు పూడిక తీసి మరమ్మతులు చేయాలని ఇరిగేషన్ అధికారులు త్వరగా చొరవ చూపాలని రామారెడ్డి మండల స్థానిక రైతులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పాలకవర్గానికి ఘన సన్మానం

**రామారెడ్డి జనవరి 19 (ప్రజా జ్యోతి)**
రంగంపేట్ గ్రామములో గ్రామ సర్పంచ్ షేక్ సాలెహా సుల్తానా కి,ఉప సర్పంచ్ శ్రవణ్ గౌడ్,వార్డ్ సభ్యులు ఆధరి రాములు,భూంపల్లి శేఖర్,నోముల పుష్పలత, మధునాల సులోచన, పర్స ప్రమీల,దర్నీ రాములు, పర్స మల్లయ్య, రంగంపేట్ గ్రామ మహిళా సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏపీఎం పద్మావతి, సిసి అబ్బ లింగం, వివోఏ మమత, గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి మంజుల, కోశాధికారి లహరి, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## అడ్లూరు ఎల్లారెడ్డి థాయ్బుందులో పాల్గొన్న ఇస్రోజీవాడి సర్పంచ్ చిందం మల్లేష్

**కామారెడ్డి రూరల్ జనవరి 19 ప్రజా జ్యోతి**

అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన థాయ్బుందు కార్యక్రమంలో ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువుకు సంబంధించిన పత్రం నీళ్లను వదిలే కార్యక్రమాన్ని గ్రామ ఆచారాల ప్రకారం ఘనంగా నిర్వహించారు.వ్యవసాయానికి ప్రాణాధారమైన నీటి వనరులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సర్పంచ్ చిందం మల్లేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి చెరువులు, కుంటల సంరక్షణతోనే సాధ్యమని తెలిపారు. సంప్రదాయాలు, సంస్కృతి కొనసాగింపుతో పాటు రైతుల సంక్షేమానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.

థాయ్బుందు కార్యక్రమం ఇస్రోజీవాడి గ్రామంలో చెరువు ఆయకట్టలు పరిశీలించారు సందర్భంగా ఇరిగేషన్ ఇరిగేషన్ అధికారులు అధికారులు గ్రామ ప్రజలు పూజలు నిర్వహించి, చెరువు నీటికి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో స్థానిక సిద్ధం స్వామి కొత్త రాజు మానేటి శ్యామల బాబు కడారి మల్లేష్ చిట్కురి సాయిలు కొత్త లింగం



పెంటయ్య దుబ్బాక రాజు పత్రి సురేష్ కంచర్ల లక్ష్మణ్ ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బెదిరించి డబ్బు కాజేసిన ఇద్దరిపై కేసు నమోదు

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 19. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రామారెడ్డి చౌరస్తాలో గల ఏడవ నెంబర్ కల్లు దుకాణం వద్ద కు మహమ్మద్ ఇర్ఫాన్ అనే వ్యక్తి ఈనెల 13వ తేదీన కల్లు తాగడానికి వెళ్లగా అక్కడే పరిచయమైన ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ పై వచ్చి అతని ని మోటార్ వెహికల్ పై ఎక్కించుకొని సిరిసిల్ల రోడ్డులో గల రాజారెడ్డి గార్డెన్ సమీపంలో తీసుకువెళ్లి ఇనుపరాడుతో చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ 700 రూపాయలు నగదు తీసుకొని వెళ్ళిపోయారు ఈ విషయమై కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయగా పోలీసులు స్పందించి విచారణ చేపట్టి జిల్లా ఎస్పీ ఆదేశానుసారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి సూచనల మేరకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి 24 గంటల లోపు పట్టుకోవడం జరిగిందని వారి వద్ద నుండి దొంగతనం సొత్తును స్వాధీన పరచుకోవడం జరిగిందని నిందితుల ను అధికారంలోకి తీసుకోవడం వారి పేర్లు మహమ్మద్ కుదిబుద్దిన్ (33) వృత్తి లేబర్ నివాసం ఇస్లాంపూర కాలనీ, మరో వ్యక్తి మహమ్మద్ సమీర్ (21) వృత్తి లేబర్ నివాసం ఇస్లాంపూర కాలనీ




పేరు ఇరువురు కామారెడ్డికి చెందినవారు వీరి వద్ద నుండి 700 రూపాయల నగదు, టీవీఎస్ ఎక్సెల్ వాహనం, ఒక మొబైల్, స్వాధీనం చేసుకోవడం జరిగిందని పత్రికాముఖంగా తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి కేసు చేదించినందుకు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం మీదే జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ



### ప్రణాళిక బద్ధమైన చదువు విజయానికి మార్గం" అంశంపై మానసిక అవగాహన సదస్సు

**కామారెడ్డి రూరల్ జనవరి 19 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో "ప్రణాళిక బద్ధమైన చదువు విజయానికి మార్గం" అనే అంశంపై విద్యార్థులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ.. మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకున్నప్పుడే దేనినైనా జయించగలమని ఉద్ఘాటించారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు ప్రణాళిక వేసుకొని చదువుకోవాలని, సందేహాలు ఏమైనా ఉంటే తమ ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పరీక్షా కాలంలో విద్యార్థులకు ఏర్పడే మానసిక సమస్యలు, టీనేజీలో వచ్చే అవరోధాలను అధిగమించేందుకు విద్యార్థులతో చర్చించారు. ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని అటువంటప్పుడే విద్యార్థులు చదువుపై ఇష్టంతో మార్కులు సంపాదిస్తారన్నారు. మార్కులు తక్కువ వచ్చాయని ఫెయిల్ అయ్యా మను మానసిక చింతను దరిచేరనీయరాదని, ఎటువంటి మానసిక సమస్యలు తలెత్తిన తమను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎక్సైజ్ ఎస్సై విక్రం కుమార్ మాట్లాడుతూ.. టీనేజ్లో విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసవ్వడం గత కొంతకాలంగా చూస్తున్నట్లు ఇప్పుడు కాకపోయినా రానున్న రోజుల్లో విద్యార్థులు చెడు వ్యసనాలకు దగ్గరయ్యే



అవకాశం ఉండడంతో వాటి జోలికి వెళ్లకుండా ఉండేందుకు, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్ధాలను విద్యార్థులకు వివరించారు. తమ ఇళ్లల్లో కానీ తమ చుట్టుపక్కల ఇళ్లల్లో కానీ గ్రామాల్లో మత్తు పదార్థాలు ఎవరైనా వినియోగించిన కలిగి ఉన్న తమకు సమాచారాన్ని చేరవేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి క్రమశిక్షణాహితంగా ఉంటూ విజయాలను సొంతం చేసుకోవాలని సూచించారు. మానసిక సమస్యలు తలెత్తితే 14416ని, డ్రగ్స్ సంబంధిత సమాచారం తెలిస్తే 14446 ని సంప్రదించాలని తమ వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ



**పిట్లం జనవరి 19 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్--2026 కార్యక్రమంలో భాగంగా పిట్లం మండల కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ ఘనంగా ముగిసింది. ఈ ర్యాలీలో ఎంఆరచవతీతీచ, ఎంఈఓ, స్థానిక గ్రామ సర్పంచ్, ఏఎంసీ చైర్మన్, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలోని యువత సీఎం కప్ క్రీడా పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు.స్థానిక సర్పంచ్ శేఖర్ మాట్లాడుతూ.. పిట్లం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల యువ క్రీడాకారులు సీఎం కప్--2026 లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమే సీఎం కప్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. యువత క్రీడల వైపు మొగ్గుచూపి ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మండలంలోని యువత, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సీఎం కప్--2026 లో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

## గృహ నిర్మాణం ఆర్డర్ కాపీ అందజేత



**రామారెడ్డి జనవరి 19 (ప్రజా జ్యోతి)**

ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రామారెడ్డి మండలంలో గల పోసానిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్డర్ కాపీ అందజేయడం జరిగింది. 18 మంది లబ్ధిదారుల కు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు సుద్దాల బాల్రాజ్, గీరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గంద్ర అంజయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుద్దాల బాలరాజు, రామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ మెంబర్లు,రాజమణి,ధర రాకేష్, సుతారి సురేష్ , బండి రూప, పోచయ్య, గంద్ర శిరీష, నర్సింహులు, సాకలి సత్యవ్వ, సాయిలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతుల భాస్కర్ రెడ్డి, సాకలి సాయిలు,పాల్గొన్నారు.

## పశు వైద్యశాలకు స్వంత ఖర్చుతో మెరుగులు

**పెద్ద కొడప్గల్, జనవరి 19, (ప్రజా జ్యోతి):**



పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పశు వైద్యశాలను మరింత పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా పశు వైద్యుడు డా. జాదవ్ సురేష్ ఆదర్శప్రాయమైన చర్యకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ నిధులను ఎదురుచూడకుండా, తన స్వంత డబ్బులతోనే ఆసుపత్రి భవనానికి సున్నం, పెయింట్ తనే వేస్తు ప్రజాసేవలో తన నిబద్ధతను చాటుకున్నారు.రోజూ పశుపాలకులు వచ్చే ఈ పశు వైద్యశాలలో పరిశుభ్రత, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు డా. సురేష్ తెలిపారు. ఆసుపత్రి సుందరీకరణతో పాటు పశువులకు మెరుగైన చికిత్స అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.డా. జాదవ్ సురేష్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానిక పశుపాలకులు, గ్రామస్తులు హర్షిస్తూ మూగ జీవాలకు కూడా అలాగే సేవ చేయాలని సూచిస్తు అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధి నిర్వహణకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన ఆయన చర్య ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**ఎల్లారెడ్డి, జనవరి-19(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. మిట్టి ల్యాబ్స్ త్రై కన్జర్వేషన్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సదస్సులో ప్రధానంగా వరి పంటలో ఆల్టర్నేట్ వెట్టింగ్ అండ్ డ్రయింగ్ (ఏడబ్ల్యూడీ) పద్ధతి అమలుతో రైతులు పొందే లాభాలపై విస్తృతంగా చర్చించారు. వరి పొలాల నుంచి వెలువడే మీథేన్ అనే హానికర వాయువును ఎలా తగ్గించవచ్చో, దాని ద్వారా పంట దిగుబడి పెరుగుదల, నీటి వినియోగం తగ్గింపు, చీడపీడల నివారణ వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడిని తగ్గించి ఆదాయాన్ని పెంచుకోవచ్చని, అదే సమయంలో పంట ఆరోగ్యం, మట్టి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎల్లారెడ్డి ఏవో అనిల్, నిజాంసాగర్ ఏవో అమర్ ప్రసాద్, త్రై టీం



నుంచి అభిషేక్, రాజు, గణేష్, మిట్టి టీం బెంజమిన్, క్రాంతి వ్యవసాయ విస్తరణాధికారులు ముఖిద్, రాజా గౌడ్, రవీందర్ హాజరయ్యారు. అలాగే మీసంపల్లి గ్రామ సర్పంచ్ మైసయ్య, ప్యాక్స్ చైర్మన్ నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో సి.ఐ






**మెండోరా: జనవరి/19 (ప్రజా జ్యోతి)**

మెండోరా మండల కేంద్రంలో సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా పోలీసు సిబ్బందితో కలిసి ఎస్.ఐ జాదవ్ సుహాసిని నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో కొన్ని వేల మంది రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె తెలిపారు. వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించక పోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడపడం, మైనర్ లకు వాహనాలను ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల బాధిత కుటుంబాలు రోడ్డు మీద పడాల్సి వస్తుందని, కావున అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో సహకరించాలని కోరారు. అనంతరం మెండోరా నుండి దూదిగాం రోడ్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఇందులో భాగంగా దూదిగాం దగ్గర ఎన్.హెచ్ 44 రోడ్డు వద్ద బ్లాక్ స్పాట్ అయిన కోతి దేవుని వద్ద మెండోరా ఎస్సై సుహాసిని ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సి.ఐ జాన్ రెడ్డి గారు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదంలో తమ ఆత్మీయులను కోల్పోయిన బాధితులతో మాట్లాడడం జరిగింది. పోచంపాడు కి చెందిన మహమ్మద్ జహంగీర్ రోడ్డు ప్రమాదంలో తన కొడుకును కోల్పోయారని గత 3 నెలల క్రితం పోచంపాడు లో తన కోడుకు హెల్మెట్ ధరించకుండా బైక్ డ్రైవ్ చేస్తూ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టగా అక్కడిక్కడే చనిపోయాడని ఆయన బాధపడ్డారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లనే తన కొడుకును కోల్పోయారని బాధపడ్డారు. ఆర్మూర్ సి.ఐ మాట్లాడుతూ హెల్మెట్ అనేది బరువు కాదు - బాధ్యత అని తెలిపారు.ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మెండోరా మండల నూతన సర్పంచులు, వార్డు సభ్యులు, వాహనదారులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

# ఉప సర్పంచ్ల అధ్యక్షునిగా లౌడియా మహిపాల్ నాయక్



**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి న్యూస్)19**

ఇందల్వాయి మండల ఉప సర్పంచుల పోరంల మండల అధ్యక్ష,కార్యదర్శులను ఎన్నుకున్నారు.ఉప సర్పంచుల పోరం మండల అధ్యక్షునిగా లావుడియా మహిపాల్,ప్రధాన కార్యదర్శిగా సౌందర్య అశోక్, ఉపాధ్యక్షులుగా వడ్ల శీను, సహాయ కార్యదర్శిగా సుదర్శన్, సలహాదారులుగా గంగాధర్, సభ్యులు శ్రీను సోమల నాయక్ బాలు భూపతి వెంకట్ శ్రీను రవిలు ఎన్నికయ్యారు.ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన మహిపాల్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ఉప సర్పంచ్ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న రోజులలో అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేస్తామని అన్నారు.ఏ గ్రామంలోనైనా ఏ ఉప సర్పంచ్ కి ఆపద వచ్చిన ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని



అధ్యక్ష,కార్యదర్శులు, తెలిపారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ని కలిసి ఎమ్మార్వో ను కలిసి వారిని సన్మానించారుఈ కార్యక్రమంలోమండలంలోని అన్ని గ్రామాల ఉపసర్పంచులు పాల్గొన్నారు.



## ఇస్రో సందర్శనకు విద్యార్థిని ఎంపిక

**రామారెడ్డి జనవరి 19 (ప్రజాజ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన దండే బోయిన రాఘవిక/సత్యం, విద్యార్థిని పదవ తరగతి విద్యార్థులకు ప్రతిష్టాత్మకమైన ఇస్రో సంస్థను సందర్శించే కార్యక్రమానికి గత సంవత్సరం అక్టోబర్ లో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 50 మంది విద్యార్థులను ఎంపిక చేయడం తో పాటు 30 మంది ఉపాధ్యాయులను ఈ నెల 29న జిల్లా కేంద్రం నుండి ఇస్రో సందర్శనకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా విద్య అధికారి రాజు తెలిపారు. ఇట్టి విషయం పై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రఫీ



**ఎల్లారెడ్డి, జనవరి- 19(ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలనిసహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ రఫీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026 సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు, ప్రోత్సాహకాలు గురించి వివరించారు.సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఇర్షాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు పొందిన అవగాహనను తమ తల్లిదండ్రులు కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు,అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి



**రామారెడ్డి జనవరి 19 (ప్రజాజ్యోతి)**

గల్ఫ్ లో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని మండల గల్ఫ్ అధ్యక్షులు బండా సురేందర్ రెడ్డి కోరారు.రామారెడ్డి మండలం,రెడ్డిపేట్ గ్రామానికి చెందిన గోపు రాములు బ్రతుకుతెరువు కోసం దుబాయ్ వలస వెళ్లడం జరిగింది.అతను వారం రోజుల క్రితం దుబాయి లో బాత్రూంలో కాలు జారిపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు .తన కుటుంబానికి ఎటువంటి ఆధారం కూడా లేదని చనిపోయిన వ్యక్తికి కూతురు,కుమారుడు ఉన్నరని, వారి బ్రతుకుతెరువు కోసం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తరపున గల్ఫ్ ఎక్స్ గ్రేషియా పథకం నుండి ఐదు లక్షల రూపాయలు అందజేయాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు.మృతుని అంత్యక్రియలు రెడ్డిపేట్ లో ఆదివారం జరిగాయి. బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. కుటుంబ భారాన్ని మోయడం కోసం వలస వెళ్లి, అక్కడ ఎన్నో కష్టాలు పడుతున్న కార్మికులు ఎంతోమంది ఆరోగ్యం బాగా లేక,ఇతర సమస్యలతో అక్కడే చనిపోతున్నారు. ఇలా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరారు.వీటితో పాటు గల్ఫ్ లో చనిపోయిన ప్రతి ఒక్క కుటుంబానికి ఎక్స్ గ్రేషియా తోపాటు ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కటి అందజేసి వారి తోడ్పాటుకు సహకరించాలని కోరారు.